



# ప్రార్థన

చెరుకుపల్లి శివరామమూర్తి

"సతీష్‌రావు గారూ! మీ నాన్న గారి పరిస్థితి మరింత క్రిటికల్‌గా అయింది."

"అంటే."

"పక్షవాతం వచ్చి నోరూ, ఎడమ కాలూ, ఎడమ చెయ్యీ పడిపోయాయి. దీనికి తోడు హార్ట్ ఎటాక్. మరో మూ డ్రోజుల దాకా ఏమీ చెప్పలేం. అందరికి కబురు పెట్టండి."

"పోనీ హాస్పిటల్‌కు తరలించ మంటారా, డాక్టర్!"

"మంచిదే కాని, ఆయన చివరి క్షణాలు ఈ ఇంట్లోనే గడిచిపోవాలని మీరు చెప్పారు కదా!"

"అవు నవును." సతీష్ • గుర్తు కొచ్చిన వాడిలా నుదురు కొట్టుకున్నాడు. "నాన్న గారి కోరిక ఇది."

"అయినా సతీష్ రావు గారూ! ఇక్కడ కూడా ఏం లోపం జరగటం లేదు. అన్ని ఏర్పాట్లు, నదుపాయాలు ఇక్కడే చేశాము. ఇరవై నాలుగ్గంటలూ మా క్లినిక్ డాక్టర్సే కాకుండా నేను కూడా ప్రతి గంట కోసారి వచ్చి పర్యవేక్షణ చేస్తాను."

"థాంక్యూ డాక్టర్!"

డాక్టర్ నిష్క్రమించాడు.

ఆ గది తలుపులు ఓరగా వేసి ఉన్నాయ్! అక్కడ నుంచి సతీష్, డాక్టర్ మాట్లాడుకున్న మాటలు ఈ గదిలో పాపారావు చెవిలో పడ్డాయ్!

సతీష్ - అంటే పాపారావు పెద్దబ్బాయి, గదిలోకి వచ్చాడు. "నాన్నా! మ రేం ఫర్వాలేదు. ఓ రెండు మూ డ్రోజుల్లో కోలుకుంటారు." అతని కంఠం ఏదో మొక్కుబడిగా ఉంది. అతని ఆలోచనన్నీ సంక్రమించబోయే కోట్ల రూపాయల మీద ఉన్నాయ్.

పాపారావు ఏదో చెప్పాలని విఫల యత్నం చేశాడు "అ....ఊ..." అని మాత్రం అతి కష్టం మీద అనగలిగాడు.

ఏ మనుకున్నాడో ఏమో తండ్రి కళ్ళు మూసుకోవటం గమనించి సతీష్ ఆ గదిలోంచి నిష్క్రమించాడు.

పాపారావు నిస్త్రాణగా కళ్ళు మూసుకున్నాడు. 'అయితే మరో మూ డ్రోజుల కంటే తను బ్రతకడు. ఇంతవరకూ అంటే డాక్టర్ ప్రకటించిన తన మరణ వార్త ముందు క్షణం వరకు అతడి ఆలోచనలు మరో విధంగా పరిభ్రమిస్తున్నాయ్. ఇంతవరకూ బ్రతికి బయటపడి బట్టకట్టా ననే ఆశ డాక్టర్ మాటలకు అడుగంటి పోయింది.

ఉన్న ట్టుండి గది వెనక నుంచి కిటికీ పక్కగా ఏవో గుసగుసలు. తోటమాలి రంగయ్య తాత, పని మనిషి మంగమ్మ

## అంతరిక్షంలోకి సైన్సు ప్రవేశించిన వైనం

ఈ రోజులలో అంతరిక్షంలోకి వెళ్లి రావడమంటే మనం ప్రక్క వీధిలోకి వెళ్ళి వచ్చినంత సునాయాసంగా శాస్త్రజ్ఞులు ప్రయాణాలు చేస్తున్నారు. ఈ నాటి సులువైన ప్రయాణాలకు దాదాపు మూడు దశాబ్దాల చరిత్ర ఉంది. 1958వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా శాస్త్ర వేత్తలు జూపిటర్ అనే రాకెట్ ద్వారా సైటిఫిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇది ఆ కక్ష్యలో దాదాపు పది సంవత్సరాలు విజయవంతంగా పనిచేసింది. ఆ తరువాత అనేక ప్రయోగాల అనంతరం 1981 ఏప్రిల్ 12న తిరిగి ఉపయోగించుకునే విధంగా అత్యాధునిక స్పేస్ షటిల్ కొలంబియాను ఫ్లోరిడాలోని కేప్ కెనరివాల్ నుండి ప్రయోగించారు. ఈ నౌక తన ప్రయోగాలను దిగ్విజయంగా ముగించుకొని 54 గంటల అనంతరం తిరిగి భూమి పైకి వాలింది. ఆ తరువాత జరిపిన ప్రయాణాల పరంపరలో పడిపోయిన ఉపగ్రహాల రిపేరు, అంతరిక్షంలో మానవుని నడక, మానవుని చంద్రలోక యాత్ర మొదలైన విజయాలన్నీ ఉన్నవి.

అయితే 1986లో ఛాలెంజర్ నౌక ద్వారా తిరిగి వచ్చిన సిబ్బంది అనూహ్యంగా మరణించడంతో కొద్ది కాలం తాత్కాలికంగా పరిశోధనలు నిలిపి వేసినప్పటికీ తిరిగి 1988 నుండి ప్రయోగాలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు.

వల్లాల సుషమ [బలపాల]

---

మాట్లాడుకుంటున్నారు.

"మంగీ! నీకు ఎరు కయిందా!"

"ఏటో సెప్పు తాత!"

"పెద్దయ్య గారు సచ్చిపోతున్నారట.. సతీష్ అయ్య గారు పెద్దమ్మ గార్కి సెప్తాంటే ఇన్నాను."

"పోనీ తాత! పీడా ఇరగ డవుద్ది." మంగి కంఠంలో అక్కసు.

"పాపాత్ముడు... ఎన్ని పాపాలు సేశాడే... థూ!" ఈ సారి ఉమ్మేసింది.

రంగయ్య వత్తాసుగా - "అవునే రాచ్చసుడు. ఈ బూమాతకు పాపం బరువు తగ్గిపోతాది" అన్నాడు.

"రేయ్!" పాపారావు పెద్దగా వేయబోయిన కేక గొంతు దగ్గరే కుప్పకూలిపోయింది. ఒక్క ఉదుటున లేచి వాళ్లిద్దరి పీక పిసికేయాలనుకున్నాడు గాని, శరీరాన్ని ఒక్క అంగుళం కూడా కదల్చలేక పోయాడు. పాపారావుకు తనలోని నిస్సహాయతకు ఏడుపొస్తోంది.

ఎదురుగా గోడ మీద తండ్రి ఫోటో నవ్వుతూ వెక్కిరిస్తున్నట్టుగా కనపడుతోంది. తన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు. ఆ రోజుల్లోనే లక్షల కొద్దీ తన ఆస్తినీ, సర్వస్వాన్నీ త్యాగం చేసి క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వాడి తుపాకీ గుళ్లకు అసువులు బాసిన అమర మూర్తి. మహోన్నత త్యాగమూర్తి.

మరి త నే...

తల్లి ఎన్నిసార్లు మందలించిందో - "పాపయ్యా! నువ్వెన్నుకున్న మార్గం మంచిది కాదురా!" అని.

"అవు నమ్మా! నాన్న గారు లక్షలు పోగొట్టుకుని మమ్మల్ని బికార్లను చేశారు. తిరిగి అణా పైసల వడ్డీతో సహా మనం పోగొట్టుకుంది రాబట్టుకోవాలి."

"నాన్న గారు సర్వస్వాన్ని త్యజించి శాశ్వతమైన కీర్తిని సంపాదించారురా, పాపయ్యా! నలుగురికీ, మార్గదర్శకులయ్యారు. త్యాగమే నిజమైన జీవితంరా పాపయ్యా! నీలాగా డబ్బు కోసం, నీ ఒక్కడి స్వార్థం కోసం, లక్షల కోట్లతో కూడి ఉన్న సమాజ శ్రేయస్సును విస్మరించి, వందల వేల మంది జీవితాల్ని నాశనం చేయటం నీకు ధర్మం కాదురా పాపయ్యా!"

ఆ తల్లి మాటలు ఆనాడు నీటి మీద రాతలే అయ్యాయి.

పాపారావు ఆలోచిస్తున్నాడు. తన పదవుల కోసం, డబ్బు కోసం, కరడుగట్టిన స్వార్థం కోసం త నెన్ని అరాచకాలు చేయించాడు. ఎంత మంది గూండాలతో ఎన్ని హత్యలు చేయించాడు. ఎన్ని మానభంగాలు చేయించాడు? ఎందరి జీవితాల్లో నిప్పులు పోశాడు.

పాపారావు ఉలిక్కి పడ్డాడు. "ఏమిటీ, తను ఇలా ఆలోచిస్తున్నాడు?" ఒక్కసారి విశ్వ ప్రయత్నం చేసి ఆలోచన లన్నింటినీ వెనక్కి నెట్టి వేయాలని చూశాడు. కానీ సాధ్యం కావటం లేదు. ఏదో, ఏదో ఎక్కడో మారుమూల నుండి జీవితమంతా నొక్కి వేసిన అంతరాత్మ వెళ్లుకొస్తోంది, దాని గొంతు పిసికేందుకు ఎంతగా ప్రయత్నిస్తోంటే అది అంతకు రెట్టింపుగా విజృంభిస్తోంది.

పాపారావు ఒక్కసారి వెను తిరిగి చూసుకున్నాడు. తను నడిచిన బాటలో రక్తపాతాలూ, తెగిపోయిన తలలూ, అవయవాలూ, మానభంగాలు కావింపబడిన స్త్రీ మూర్తుల రోదనలూ, తండ్రుల్నీ తల్లుల్నీ పోగొట్టుకున్న పిల్లల ఆక్రందనలూ, తన కామినీ కాంచన అధికార వ్యామోహ కరవాలాల కసరత్తులో కుప్పలు తిప్పలుగా తెగిపడిన కళేబరాలూ...

పాపారావు అంతరాంతరాల్లో నించి "అయ్యో!" అనే భావం అప్రయత్నంగా వెలువడింది.

ఏమి టీ జీవితం.... చూస్తుండగానే అయిపోయింది. బాల్యమూ, యౌవనమూ, కౌమారమూ, వార్ధక్యమూ - ఒక్కసారి వెనుతిరిగి చూసుకుంటే - అంతా నిన్న మొన్న జరిగినట్టుగా అనుభూతి. అంతా కల లాగా కరిగిపోయింది. నిజంగా ఈ జీవితం మాయేనా.. నడుస్తోన్న నీడయేనా... క్షణికమేనా... ఈ క్షణికమైన జీవితంలో, బుడగలాంటి జీవితంలో త నెలా బ్రతకాడు. ఏం చేశాడు? ఏం సాధించాడు?

కిటికీ ప్రక్కన ఎవరో "థూ" అని ఉమ్మేస్తున్నారు. రంగయ్య తాతతో డ్రైవర్ డేవిడ్ అంటున్నాడు.

"చావనీ తాతా ఈ ముసలి పీనుగను. ముప్పయ్ ఏళ్లు ఈ నరరూప పిశాచం దగ్గిర పని చేశాను. నన్ను చావకుండా, బ్రతక్కుండా జీవచ్ఛంలా చేసి నా చేత ఎన్నో దారుణాలు చేయించాడు. తాతా! సైతాన్‌కు బానిస నయ్యాను. ఈ రాక్షసుడు ఎప్పుడు చస్తాడా, ఈ ఊడిగంలోంచి ఎప్పుడు ఊడిపోదామా అని ఎదురు చూస్తున్నాను. అనుక్షణం ఆ యెహోవాను ప్రార్థిస్తున్నాను."

పాపారావుకు ఒక్కొక్క మాట అశనిపాతంలా తగిలింది.

"నే నంటే ఇంత మందికి ఇంత విద్వేషమా! ఇంకా ఎంత మంది 'ఎన్నెన్ని విధాలుగా శపిస్తున్నారో!"

ఆ పక్క గదిలోంచి మళ్లీ మాటలు వినపడుతున్నాయ్. ఎవరో అమ్మాయి చిన్న కొడుకు హరీష్‌తో మాట్లాడుతోంది. పాపారావు చెవులు రిక్కించి వింటున్నాడు. ఆ అమ్మాయి హరీష్‌ను ప్రాధేయపడుతోంది.

"సార్! మాది చాలా పేద కుటుంబం సార్! నా కీ ఊరు బదిలీ ఇప్పిస్తే మా కుటుంబాని కెంతో చేయూతగా ఉంటుంది సార్! మా నాన్నకి పక్షవాతం సార్! మా అమ్మ చిన్నప్పుడే పోయింది సార్! తమ్ముళ్లు, చెల్లెళ్లు అందరూ నా మీద ఆధారపడ్డారు సార్! మీ రొక్కసారి మినిస్టర్ గారితో చెపితే పని అవుతుంది సార్!"

"దా న్దేముంది. అలాగే చేద్దాము. ముం దా గదిలోకి పద."

పాపారావు విశ్వ ప్రయత్నం చేసి తల అటువైపు తిప్పాడు.

అద్దాల కిటికీలోంచి కొడుకు కనపడుతున్నాడు. హరీష్ ఆ అమ్మాయి భుజాల మీద చేతులు వేస్తున్నాడు.

షాక్ తిన్నట్టుగా ఆ అమ్మాయి రెండడుగులు వెనక్కి వేసింది.

"వద్దు సార్! మీ కిది న్యాయం కాదు సార్! వచ్చే నెల మా బావతో నా పెళ్లి కూడా నిశ్చయమైంది సార్!"

"అయితే శోభనం పెళ్లి కూతురివా... ఇక అసలు వదిలేది లేదు."

ఆ అమ్మాయి రెండు చేతులు జోడించి ఏడుస్తోంది.

"ఇదిగో చూడు పిల్లా! ఏదో కాస్త మంచి అమ్మాయిలా కనపడుతున్నావని మర్యాదగా, మెత్తగా అడుగుతున్నాను. అయినా నా లాటి వాడు నీ లాంటి వాళ్ల మీద మనసు పడటం ఎంత అదృష్టం."

"వద్దు సార్... ప్లీజ్!"

"చివరి సారిగా చెప్తున్నాను. తలచుకుంటే నిన్ను రేప్ చేయగలను. లేదా నడి రోడ్డులో పది మంది రౌడీల చేత రేప్ చేయించి బ్లూ ఫిల్మ్ తీయించ గలను. లేదా నీ గొంతు పిసికి మా తోటలో సమాధి చేయించ గలను. అయినా నే నొక సారి మనసు పడిన తర్వాత గుమ్మం దాటి బయటకు వెళ్లటమే. ఆలస్యం చేయకుండా ఆ గదిలోకి నడు."

పాపారావు మొట్ట మొదటిసారిగా చెవులు మూసుకోవాలని అనుకున్నాడు కానీ, చేతులు

వడిపొయ్యాయి. తన కొడుకు చూస్తుండగానే ఎంత ఎదిగిపోయాడు. అయినా ఇప్పుడు తనెందుకు బాధవడాలి. అచ్చం ఒకప్పుడు తను మాట్లాడినట్టే తన కొడుకూ ఇవాళ మాట్లాడుతున్నాడు. అరటి పండు తిన్నంత తేలిగ్గా ఇలాటి మానభంగాలను ఎన్నో స్వయంగా తన చేతుల్తో తనే చేశాడు. తన కొడుకులు చేస్తున్నారని మీనం మెలేశాడు.

కాని ఇవాళ... ఈ రోజు... ఈ క్షణం ఏ మయింది?

తన అంతరాత్మ తన గుండెల మీద కుంపటిలా కూర్చొని తన పీకనులిమేస్తూ "తప్పు... తప్పు..." అని ఎలుగెత్తి అరుస్తోంది. ఎంత పెకలించుకుందా మన్నా నోరు పెగలటం లేదు. ఆ క్షణం కొడుకుతోనే కాదు. ఈ ప్రపంచంలోని ప్రతి మనిషి కాళ్ళు పట్టుకొని వలవల మని ఏడుస్తూ ప్రకటిద్దా మన్పించింది.

"నా మాట వినండ్రా! నా స్వానుభవంతో చెప్తున్నానురా... ఈ జీవితం మూణ్ణాళ్ళ ముచ్చటరా! బ్రతికిన నాలుగు రోజులూ నలుగురినీ హింసించక మంచిగా బ్రతకండిరా ఏదీ శాశ్వతం కాదురా... ఏదీ నీ వెంట రాదురా. నీ వెంట వచ్చేది నువ్వు చేసిన ధర్మమేరా.. ఇతరులకు నీవు ఇచ్చే సంతృప్తే శాశ్వత మయిందిరా."

కానీ పాపారావు నోరు వడిపోయింది. ఒక్క టంటే ఒక్క మాట కూడా బయటకు రావటం లేదు. ఇన్నాళ్లూ తనలోని మృగతృష్ణకు, పైశాచికత్వానికి బానిన అయిన పాపారావు చివరి క్షణాల్లో తన అంతరాత్మకు బానిన అయ్యాడు.

బహుశా ఈ విశ్వంలో ప్రతి జీవి అంతేనేమో!

పాపారావు అంతరాత్మ అతడు చేసిన ప్రతి ఒక్క దౌర్జన్యకాండను గుర్తు చేసి చిత్రవధకు గురి చేస్తోంది. పాపారావు తనకు తాను ఎన్ని ఉరి శిక్షలు విధించుకున్నాడో! ఇన్ని ఉరి శిక్షలకు ఇన్ని జన్మ లెత్తాలా... పాపారావుకు ఏడుపు వస్తోంది.


బయట పోర్టికోలో కారు ఆగిన చప్పుడు.

"ఎవ రయ్యుంటారు?" పాపారావు ఆలోచిస్తున్నాడు.

బయట వరండాలో కుర్చీలు లాగి కూర్చున్న శబ్దం.

"నాన్న గారి కెలా ఉంది?" ఆ వచ్చిన వాళ్ళు అడిగారు.

పాపారావు ఆ గొంతును గుర్తు పట్టాడు. ఆ గొంతు చీఫ్ ఇంజనీర్



శ్రీహరిరావుది. సతీష్ డాక్టర్ చెప్పిన దంతా శ్రీహరిరావుకు వివరించాడు.

"ఓ సారి వెళ్ళి చూడవచ్చా!" శ్రీహరిరావు అడిగాడు.

"నో...నో... అయన రెస్టులో ఉన్నారు. డాక్టర్ గారు వీ లయినంత వరకు డిస్టర్బ్ చే యద్దని చెప్పారు."

"ఐ సీ.."

"ఇంతకూ మీ రొచ్చిన పని..."

"మ రేమీ లేదు సతీష్ బాబూ! ప్రాజెక్టు ఇంజనీర్‌గా నన్ను తొలగించండి."

"ఎందుకు?"

"మీ కాంట్రాక్టర్లు చెప్పినట్టుగా డామ్ కడితే ఒక్క వర్షా కాలానికి మించి ఉండదు."

"దాని వల్ల మన కొచ్చిన నష్టం ఏమిటి? నాకు ముప్పయ్ కోట్లు మిగులుతున్నాయ్. మీ కో రెండు కోట్లు పడేస్తున్నాను."

"కానీ....కానీ..."

"ఏమిటీ మీ సందేహం. అయినా అసలు వర్షా కాలం దాకా డామ్‌ను ఉంచబోతున్నామా! ఈలోగా దాన్ని డైనమెట్లతో పేల్చి వేస్తా మండీ. అసలు మీరు మీ ప్రావీణ్యాన్ని చూపి డామ్ మొత్తాన్ని ఇసుకతో కట్టకలుగుతే మరో పది కోట్లు మిగులుతాయి. దానికీ నేను రెడీ. అందులో ఫిఫ్టీ... ఫిఫ్టీ... మీ మీద ఈగ వాలకుండా చూసుకుండే బాధ్యత నాది. కావాలంటే దేశం మొత్తం మీద బెస్ట్ ఇంజనీర్‌గా ఓ అవార్డు ఇప్పించ గలను."

శ్రీహరిరావు చేతులు గుండెల మీదకు వెళ్లాయ్! "డామ్‌ను పేల్చటమే!"

సతీష్ వికృతంగా నవ్వాడు. "మనం పేలుస్తా మటండీ... మరీ అమాయకులుగా ఉన్నారు. తీవ్రవాదులు పేల్చివేస్తారు. అలా ప్రచారం వస్తుంది అంతే!"

"కానీ సతీష్ బాబూ! నాకు మనసు రావటం లేదు. నేను కూడా మీ నాన్న గారి వయసులో ఉన్నాను. రిటైరయిపోవాలని ఉంది."

"కానీ మా నాన్న గార్కి మీ రెన్ని ప్రాజెక్టులు చేయలేదు."

"అప్పు డేదో అయిపోయింది. కానీ ఇప్పుడు..."

సతీష్ మరో సారి వికృతంగా నవ్వాడు. "పశ్చాత్తాపం వచ్చిందే, పాపం! చేయవలసిన వెధవ ప న్లన్నీ చేసి మీ ముసలోళ్లు మా కుర్రాళ్లకు పాతివ్రత్య మహిమను బోధిస్తూ ఉంటారు."

శ్రీహరిరావు మొహాన్ని ఊహించుకోవటానికి పాపారావుకు భయంగా ఉంది.

"నా కెపుడూ ఇష్టంలేదు సతీష్ బాబూ! కానీ గతంలో కూడా మీ నాన్న గారి బలవంతం మీదనే..."

వెటకారంగా అన్నాడు సతీష్ - "తొంగున్నారు కదూ, పాపం! ఇ వన్నీ నా కనవసరం. మీరు ప్రాజెక్టు కట్టి తీరుతున్నారు."

శ్రీహరిరావు మరో సారి ప్రాధేయపడ్డాడు.

"చూడండి సార్! నాన్న గారితో మీ సాన్నిహిత్యాన్ని గుర్తుంచుకొని ఇంతవరకూ మర్యాదగా మాట్లాడాను. ఇసుకతో డామ్ కట్టారో, లేకపోతే కుటుంబంతో గోదావరిలో కలసిపోతా రో ఆలోచించుకోండి." మరికొద్ది నిముషాల్లో కారు కదిలిన చప్పుడు. శ్రీహరిరావు వెళ్లిపోయాడు. సతీష్ లోపల కొచ్చాడు. కొడుకు మొహం చూడటానికి భయం వేసి పాపారావు కళ్లు గట్టిగా మూసుకున్నాడు.

సతీష్ కళ్లు మూసుకొని పడుకొని ఉన్న తండ్రి వైపు చూసి మళ్లీ బయట కెళ్లాడు.

"అస లీ ప్రాజెక్ట్ గురించి ఐడియా ఇచ్చిన వాడు తనే. కానీ దీని వల్ల రేపటి రోజున వందల కోట్ల రూపాయల నష్టం. వేల ఎకరాలు, వందల వేల రైతు కుటుంబాలు ఘోరంగా నష్టపోతున్నాయ్! పాపం, శ్రీహరిరావు గతంలో తన నెన్నిసార్లు కాళ్ళు పట్టుకొని బ్రతిమిలాడాడో... అయితే తన కంటే తన కొడుకు ఇంకా మంచివాడు. వినకపోతే గోదావరిలో కలుపుతా నన్నాడు. అదే త నయితే శ్రీహరిరావు భార్యనూ, కూతుర్ని కలిపి ఒకేసారి రేప్ చేయిస్తానని" అన్నాడు.

పాపారావు గుండెలో సుళ్ళు సుళ్ళుగా బాధ. 'ఇ వన్నీ ఎందుకు చేశాను? అక్రమంగా వందల కోట్ల కొద్ది ఆస్తిని సంపాదించాడు. ఇప్పుడు ఒక్క చిల్లి గవ్వ కూడా తన వెంట రావటం లేదు. పైగా అందరూ తనను శపిస్తున్నారు. అయ్యో! ఎన్ని పాపాలు చేశాను. నా కసలు ప్రాయశ్చిత్త మనేది ఉన్నదా!"

ఈలోగా తల్లి వచ్చింది. ముడుతల పడ్డ ఆమె ముదుసలి మొహంలో ఏదో తెలియని నైరాశ్యం. ఆమె వెంట ఎవరో ఉన్నారు.

తల్లి పాపారావుతో అంటోంది - 'పంతులు గార్రా అబ్బాయ్! నాకు రోజూ పురాణం విన్పిస్తుంటారు. కొన్ని రోజులు నీ క్కూడా విన్పించమని చెప్పాను."

పాపారావు మరో సారి మూల్గాడు.

"పంతులు గారూ! అబ్బాయి పరిస్థితిని చెప్పాను కదా! వాడి నోరు పడిపోయింది. కాస్త ఆ భగవద్గీతలో

నాల్గు ముక్కలూ, పురాణాల్లో నాల్గు మంచి మాటలు వాడి చెవిలో వడేయండి."

"అలాగే నమ్మా!" వంతులు గారు అన్నాడు.

"మీరు ప్రారంభించండి. నా క్కాస్త లోపల వని ఉంది." తల్లి నిష్క్రమించింది.

వంతులు గారు కుర్చీ ముందుకు లాక్కుని పాపారావు మొహంలోకి తొంగి చూస్తూ అన్నాడు.

"నన్ను గుర్తు వట్టావురా పాపారావ్!"

పాపారావు కళ్లలో కోపం - "ఏమి టీ వంతులు ఏక వచనంతో తిడ్తున్నాడు."

"అవున్రా పాపీ! నీకు నేను గుర్తుంటా నట్రా. వది నంవత్సరాల క్రితం నువ్వు తెరమరుగున ఉండి జరిపిన విద్యార్థుల ఉద్యమంలో నా ఒక్క కొడుకును అమానుషంగా హత్య చేయించావ్!"

పాపారావ్ వినలేనట్టుగా కళ్లు గట్టిగా మూసుకున్నాడు.

"పావం! గుర్తు ఉండదు పిశాచపు వెధవా! అయినా నీవు చేయించిన నర మేధాల్లో నా కొడుకు హత్య ఎంత చిన్న విషయం. కానీ పాపీ... ని న్నీనాడు ఈ స్థితిలో చూస్తున్నందుకు నాకు భలే ఆనందంగా ఉందిరా."

పాపారావ్ కళ్లు ఎరు పెక్కాయ్!

"ఒరేయ్ పాపిగా! నా మీద నీకు కోపం వచ్చిం దట్రా! ఇవుడే నీ చేతిలో శక్తి ఉండి ఉంటే నా పీక పిసికి చంపి ఉండే వాడివిరా. అచ్చు నీలాటి వాడి గురించే ఆ ఆదిశంకరులు చెప్పార్రా! ఒక పాము ఒక కప్పను పట్టుకొని మింగటం ప్రారంభించిందట. అప్పటికే పాము నోట్లోకి కప్ప నగం దాకా వెళ్లిపోయింది. ఇంతలోకి కప్పకు కొంచెం దూరంగా ఒక ఈగ వ్రాలింది. వెంటనే ఆ కప్ప తను పాము నోట్లో ఉన్న విషయం గురించి మర్చిపోయి ఆ ఈగను తినాలని నాలుక చాస్తోందిట. ఆ కప్పలాగే అంతిమ ఘడియల్లో ఉన్న నీవు నీ నైజాన్ని మానుకోలేదురా!"

పాపారావుకు ఏడు పొస్తోంది. ఉక్రోషం వస్తోంది. నిజంగానే వంతులు పీకను పిసి కెయ్యాలనంత ఆగ్రహం ముంచుకొస్తుంది. మరో సారి కళ్లతో హుంకరించాడు.

"ఓహో! నీకు భయపడ్తా ననుకున్నావురా పీనుగా.. లేదు. ను వ్వే క్షణంలో అయినా చచ్చిపోతావ్! లేదా నువ్వు మామూలు మనిషివి అవుతావని అనుమానం వస్తే నేనే నీ పీక పిసికి చంపి నా చనిపోయిన కొడుకు ఆత్మకు శాంతిని చేకూరుస్తానురా!"

ఈసారి పాపారావ్ కళ్లలో నిస్సహాయత తడిగా మారింది.

"అరే పిశాచాలు ఏడుస్తాయని ఇవాళే చూస్తున్నారా పాపీ.." వంతులు వికృతంగా నవ్వుతున్నాడు. "ఇష్టం. వచ్చినట్టు వందల వేల మందిని పొట్టన పెట్టుకున్నప్పుడు ఈ కన్నీళ్లు గుర్తు రాలేదే."

ఇంతలో తల్లి వచ్చింది. "పురాణం చెపుతున్నారా, వంతులు గారూ!"

"అవు నమ్మా!"

"ఏం చెప్తున్నారు?"

"భగవద్గీతలో దైవానుర నంపద్విభాగ యోగం."

"ఏదీ నేను కూడా వింటాను! చెప్పండి." తల్లి చతికిల వడింది.

వంతులు గారు చెప్పటం మొదలు పెట్టాడు. "నర్వేశ్వరుడు, విశ్వ ప్రభువు శ్రీకృష్ణ పరమాత్మ ఏమన్నాడంటే ఘోరమైన పాపాలు, అకృత్యాలు చేసిన నీచ మానవుల్ని నీచ యోనుల్లోనే, జంతు జన్మల్లోనే తోసివేస్తానని చెప్పాడు."

"అంటే...."

"అంటే ఈ జన్మ మన చేతిలో లే దమ్మా! నేను ఇందిరాగాంధీకి కొడు నయి పుట్టి ఉంటే ఈ దేశానికి ప్రధాని అయి ఉండేవాడ్ని. అలాగే ఏ బిర్లా ఇంట్లోనో పుట్టి ఉంటే జన్మతోనే కోటీశ్వరుడి నయి ఉండే వాడ్ని. లేదా ఏ కులటకో అనాథగా పుట్టి ఉంటే జీవిత మంతా ఆ నికృష్టతను అనుభవించ వలసి వచ్చేది. ఈ రకంగా జన్మ అనేది, మన చేతిలో లేదు. మానవ జన్మ మహోత్కృష్టమైనది. దాన్ని నద్వినియోగ వరచుకొని, తన పాత్రను నలుగురూ మెచ్చుకునేటట్టుగా, నలుగురికి శాంతిని, నంతృప్తిని వంచి ఇచ్చేటట్టుగా నిర్వర్తిస్తే ఆ భగవంతుడే మరొక మంచి పాత్రను ఇస్తాడు. లేదా ఇంకా మరింతగా అధోగతిని పొందుతాడు. ఇక మనిషి విచక్షణారహితంగా అవధులే లేని పాపాలు చేస్తే ఏ కుక్కగానో నక్క గానో, పాము గానో, మరే క్షుద్ర జంతువు గానో పుట్టిస్తాడు."

"నిజంగానా వంతులు గారూ!"

"ముమ్మాటికి నత్యం అమ్మా! ఇవి నేను చెప్పిన మాటలు కావు, సాక్షాత్తూ ఆ భగవంతుడి వాక్కు."

ఒక్కొక్క మాట పాపారావు గుండెలో గునపాలు గుచ్చినట్టుగా ఉంది. తల్లి మాత్రం చాలా సేపు అలా నిర్వేదంగా శూన్యంలోకి చూస్తుండిపోయింది.

ఇంతలో తోట లోంచి ఏదో కలకలం. 'ఏమయి ఉంటుందా' అని తల్లి ఆలోచిస్తుంటే తోటమాలి తాత ప్రత్యక్ష మయ్యాడు.

"అమ్మ గారూ! పాములయ్య పామును పట్టేసిండు."

"ఏదీ!"

ఓ రెండు నిముషాల తర్వాత పాములయ్య గుమ్మం దగ్గిర నుంచున్నాడు. అతడి చేతిలో కాలనాగు. అతని చుట్టు గుమికూడిన వనివాళ్లు.

"ఏమయిం దమ్మా!" వంతులు గారు అడిగాడు.

తల్లి వివరించింది - "తోటలోకి పాము వచ్చింది, వంతులు గారూ! ఎక్కడ దాక్కుందో ఎవరికీ అంతుచిక్కలేదు. చివరకు పాముల వాడ్ని పిలుచుకు రావాల్సి వచ్చింది."

పాములయ్య అన్నాడు - "పామును నంపేయమని ఈ ళ్లంతా గోల చేస్తుం ద్రమ్మా!" వని వాళ్లను చూపుతూ అన్నాడు.

దానికి బదులుగా డేవిడ్ ఎకసెక్కంగా అన్నాడు - "మరి చంపక దాన్ని వక్కలో వేసుకుని వడుకో మంటారా!"


తల్లి అడ్డువడింది. "పామును చంపకు పాములయ్యా! దూరంగా కొండవతల అడవి ఉంది. దాని న్వస్థలంలో దాన్ని వదిలెయ్యి. అయినా అన్నీ జీవించా లనేది భగవంతుడి నంకల్పం. అయితే అనలు నమ న్యంతా ఏ స్థానంలో ఉండవలసింది ఆ స్థానంలో లేకపోతేనే వస్తుందిరా! స్థానభ్రంశం అయితేనే మంచి చెడు, చెడు మంచి అవుతుందిరా."

వని వా ళ్లందరూ ఒక్కమ్మడిగా "అదేటమ్మ గారూ! అది విష పురుగు. ఒక్క కాటుకు నఫా చేస్తది" అన్నారు.

తల్లి న్వచ్ఛంగా నవ్వింది - "పోన్లేరా పిచ్చిముండ! భగవంతుడు దానికి జ్ఞాన మివ్వలేదు. అందుకని తెలీక ఇక్కడ కొచ్చింది. దాని క్కూడా మన లాగే ప్రాణ భయం. అయినా మీ కో విషయం తెలుసా!"

"ఏ టమ్మ గోరూ!"

"త్రాచు పాము కూడా అకారణంగా



## కోహినూర్ అంటే ?

నాదర్ షా మొగల్ సామ్రాజ్యం దోచినవ్పుడు వారికి ఒక పెద్ద వజ్రం - మంచి జాతిది కనిపించింది. నాదర్ షా మెచ్చుకొని ఏమిటిది అని అడిగాడు. ఉద్యోగస్థులు "ఇది కొల్లూరు వజ్ర మండి" అన్నారు. నాదర్ షా గారు "ఏ కొయిలూర్ నై; కోహినూర్ హై" అన్నాడట, అది కొయిలూరు వజ్రం కాదు, కోహినూరు అన్నాడట] నూర్ అంటే కాంతి, కోహ అంటే కొండ. కోహినూర్ అంటే "కాంతి కొండ" అని అర్థం. ఇవ్పటికీ ఆ వజ్రానికి అదే పే రుంది. ఆ వజ్రమే ఇప్పుడు బ్రిటిష రాణి కిరీటంలో కాంతి లీనుతోంది.

సేకరణ: ఎం.వి.రేణుక [హైదరాబాద్]

కాటు వేయదురా! దానికి హాని జరుగుతుందని భయం వేసినవుడే ఆత్మ రక్షణ కోసమే కాటు వేస్తుందిరా! అకారణంగా కాటు వేసే కొంత మంది మనుమల కంటే అది వెయ్యి రెట్లు నయంరా! పాముకు విషం తలలోనే ఉంటే ఈ మనుమలకు నిలువెల్లా ఉంటుందిరా!"

అక్క డున్న వా ళ్లంద రేమనాలో తోచక మొహమొహాలు చూసుకుంటూంటే పాములయ్య మాత్రం భక్తి శ్రద్ధలతో వినవ్రంగా ఆ తల్లికి నమస్కరించి "ఎంత దయగల తల్లి వమ్మా! నాగదేవత పేనాన్ని ఒగ్గేశినావు. వది కాలాలు సల్లగా ఉండు తల్లీ!" అన్నాడు.

వంతులు గారికి కళ్లలో నీళ్లు నిండుకున్నాయి. మనసులో నమస్కరించి అనుకున్నాడు. "ఇంత దయ గల తల్లివి కాబట్టే పాములాంటి పాపారావుకు జన్మనిచ్చి భరించావు తల్లీ!"

కా సేపయ్యాక వంతులు గారితో పాటు అందరూ తమకు తోచిన వ్యాఖ్యలు చేసుకుంటూ అక్కడ నుంచి నిష్క్రమించారు.

తల్లి వచ్చి కొడుకు వక్కలో కూర్చొంది.

పాపారావులో తీవ్రమైన అవ్యక్త ఆవేదన, ఉద్వేగం, అతని కళ్లల్లో సంతత ధారగా కన్నీరు.

కొడుకు మనసు తల్లి కర్థ మయినట్టుంది. పాపారావు తలను ప్రేమగా నిమిరి అనునయంగా అంది - "పావయ్యా! నీకు కొన్ని వందల సార్లు చెప్పానురా! మందలించాను కూడా. అయినా ఇప్పు డనుకొని ఏం లాభం. కనీసం ఇప్పు డయినా పశ్చాత్తా వ హృదయంతో ఆ భగవంతుడ్ని మనసారా వేడుకో, ప్రార్థించుకో!"

పాపారావు భగవంతుడ్ని ప్రార్థించాలని ప్రయత్నం చేయటం మొదలు పెట్టాడు. "తండ్రీ! నే నెన్నో ఘోరమైన అకృత్యాలు చేశాను. నన్ను క్షమించు తండ్రీ!..."

కానీ ఆ పైన మాటలు పెగలటం లేదు పాపారావుకు. ఎన్నో వందల మంది గుండెలు బాదుకొని, జుట్టు విరియబోసుకొని, కళ్ల కెదురుగా ఆక్రందనలు చేస్తున్నట్టుగా భ్రాంతికి లో నయ్యాడు. ఆ మరుక్షణం పాపారావులో ఒక్కసారిగా దట్టమైన అశాంతి కార్చిచ్చులా వ్యాపించి నిలువెల్లా దహించివేస్తోంది. ఆ తర్వాత అత డెంత ప్రయత్నించినా భగవంతుడి మీదకు అతని మనసు లగ్నం కాలేకపోయింది. చేసిన అకృత్యాలన్ని కళ్ల ముందు నాట్యం చేస్తున్నాయి!

ఈలోగా పాపారావు చివరి క్షణాలు తెలుసుకొని అనేక మంది రావటం మొదలు పెట్టారు. ఆ వచ్చిన వాళ్లలో నూటికి తొంభయ్ తొమ్మిది మంది అతని చేత అన్యాయానికి, దోపిడీకి గు రయిన వాళ్లే. వచ్చిన వా ళ్లంతా తన గుండెల మీద నడిచి, పీక పిసుకుతున్న అనుభూతికి గు రవుతున్నాడు.

అర్ధ రాత్రి అయింది. అందరూ పడుకున్నారు. ఇ ల్లంతా నిశ్శబ్దంగా ఉంది. నవ్వడి చేయకుండా చిన్న కొడుకు హరీష్ లోపలకు వచ్చాడు. అతడి చేతిలో ఖాళీగా ఉన్న స్టాంపు కాగితాలు ఉన్నాయ్! దాని మీద పాపారావు సంతకం ఫోర్జరీ చేసి ఉన్నది. హరీష్ అటు ఇటూ చూసి ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకొని ఆ డాక్యుమెంట్ల మీద పాపారావు వేలి ముద్రను తీసుకున్నాడు. పాపారావు పెనుగులాడాలని విశ్వప్రయత్నం చేశాడు.

"సారీ, నాన్నగారూ! నా స్వార్థం కోసం చేశాను. అయినా ఇ వన్నీ మీరు నేర్పిన పాఠాలే కదా!" హరీష్ మళ్లీ ఎవరూ ఆనవాలు పట్టకుండా పాపారావు బొటన వేలు మీద సిరా మరకలు తుడిచి వేసి వెళ్లిపోయాడు. పాపారావు ఎక్కిళ్లు పడేట్టుగా ఏడుస్తున్నాడు. తన తర్వాత తన కొడుకు లిద్దరి మధ్యా రగలబోయే మరో హింసా భారతాన్ని ఊహించుకుంటూ, మధ్య మధ్యలో వంతులు మాటలు గుర్తు కొస్తున్నాయ్ "దుర్మార్గుడా! నీకు నర జన్మ రాదురా!"

తెల్లవారు జామున 'తల్లి కేదో పాడు కలలో పేడు కదిలి' న ట్టయింది. వచ్చి చూస్తే పాపారావు మరణ యాతన పడ్తున్నాడు. పాపారావు ఈసారి తనలోని యావచ్ఛక్తిని వినియోగించి నోరు పెకలించుకొని అన్నాడు.


"అమ్మా... అ...మ్మా... నా...కు... మళ్లీ... జన్మ...నిస్తావూ..."

"అలాగే పావయ్యా! తప్పకుండా నీకు జన్మనిస్తాన్రా!"

పాపారావు చివరి శ్వాస విడిచాడు.

** ** **

పాపారావు చనిపోయిన పదో రోజున ఆ తల్లి భగవంతుడికి నివేదించుకుంది తన ప్రార్థనతో -



## గుయెర్నికా

ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో చిత్రించిన చిత్రా లన్నింటిలోను సర్వోత్కృష్టమైన పెయింటింగ్ 'గుయెర్నికా'. ఈ చిత్రం పొడవు మూడున్నర మీటర్లు, వెడల్పు ఏడుంపావు మీటర్లు. నలుపు, తెలుపు, బూడిద రంగులతో ఈ చిత్రం చిత్రించబడింది. ఈ చిత్రం మధ్యలో ఓ ఎద్దు, గుర్రం బాధతో గిలగిలా కొట్టుకుంటూ ఉంటాయి. మరో ప్రక్క కాలిపోతున్న ఇల్లు ఉంటుంది. ఆర్తనాదాలు చేస్తున్న ఇద్దరు స్త్రీలు, చనిపోయిన శిశువు, రక్తసిక్తమైన గాయాలతో ఓ సైనికుడు ఈ చిత్రంలో కనిపిస్తారు. ఫాసిజం యొక్క క్రౌర్యానికి దర్పణంగా ఈ చిత్రం కనిపిస్తుంది. ఇప్పుడు ఈ పెయింటింగ్ విలువ 32 కోట్ల రూపాయలు పైమాటే.

డి. రమ [విశాఖపట్నం]

"తండ్రీ! ను వ్వున్నావో, లేదో నేను చూడలేదు. మరి నువ్వే ఉండి అడవిలో పాముగా పుట్టించ వలసిన పాపాత్ముల్ని, మనుష్యుల మధ్య ఎందుకు సృష్టిస్తున్నావో నా ఊహ కందని విషయం. నిన్ను నేను జీవిత మంతా అచంచల విశ్వాసంతో కొలిచాను.

"అయినా ఇలాంటి నర హంతకుడ్ని నా కడుపున పడేశావ్! అంతా నా ప్రారబ్దమని సరిపెట్టుకున్నాను. ఏది ఏమయినా అంతిమ ఘడియల్లో ఓ వ్యక్తికి, అతని ఆత్మ సంతృప్తి కోసం మాట ఇచ్చాను - మళ్లీ జన్మ నిస్తానని. నే నిచ్చిన మాటను నువ్వు తప్పకుండా తీరుస్తావని వేడుకుంటున్నాను. అయితే పాపారావు మరో సారి మనిషిగా పుట్టి నరమేధాన్ని చేస్తే నా ఈ ప్రార్థన అనుచిత మవుతుంది. అందుకని నా జీవితంలో నా చివరి ప్రార్థన ఇ దొక్కటే - నన్ను మాత్రం మనిషిగా పుట్టించకు."

ఆ బంగారు తల్లి పాదాలను తన శిరస్సున మోపుకొని ఆమె అశ్రు గంగను నెత్తి మీద చల్లుకొని, ఈ పుడమి తల్లి పునీతమై ఒడలంతా పులకరించిపోయింది. ★